
వైభవంగా దుబ్బ రాజన్న రథోత్సవం 6లో..

జీరో బిల్లింగ్ చూసి జీర్ణించుకోలేక ఆరోపణలు 6లో..



పెరిగిన యాసంగి సాగు

- గత సీజన్‌లో 2.92 లక్షలు...ప్రస్తుతం 2.97 లక్షల ఎకరాల్లో వరి
- లెక్కలు తేల్చిన అధికారులు
- జిల్లా వ్యాప్తంగా 3.82 లక్షల ఎకరాల్లో..
- ఆరుతడి పంటలు అంతంతమాత్రమే

జగిత్యాల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో యాసంగి పంటల సాగు జోరుగా సాగుతోంది. రైతులు పెద్ద ఎత్తున పంటలు సాగు చేస్తున్నారు. యాసంగిలో సాధారణ సాగు విస్తీర్ణం 3.20 లక్షలు కాగా ఇప్పటివరకు 3.82 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలను సాగు చేస్తున్నారు. జిల్లా లో లక్ష్యానికి మించి వరి నాట్లు వేశారు. జిల్లాలో యాసంగిలో 2.50 లక్షల ఎకరాల్లో వరి సాగు అవుతుందని అంచనా వేయగా ప్రస్తుత సీజన్‌లో 2.97 లక్షల ఎకరాల్లో వరిని రైతులు సాగు చేస్తున్నారు. ఇదిలాఉండగా జి ల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్‌లో 2.82 ఎకరాల్లో అన్ని రకాల పంటలను సాగు చేస్తారని అంచనా వేయగా, ఇప్పటివరకు జిల్లాలో అన్ని రకాల పం టలు కలిపి 3.82 లక్షల ఎకరాలు సాగు చేశారు. అంచనా కంటే సుమారు లక్ష ఎకరాలు అధికంగా యాసంగి సాగు అవుతోంది.

● పంటల లెక్క తేల్చిన అధికారులు...

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ పంటల లెక్కను అధికారులు తేల్చారు. ప్రతీ రైతు వారీగా సాగు చేస్తున్న వివిధ పంటలను లెక్కించి న మోదు చేశారు. జిల్లాలోని 71 క్లస్టర్ల పరిధిలోని గ్రామాల్లో అధికారులు ప ర్యటించి పంటల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ప్ర స్తుత యాసంగి సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 3,82,088 ఎకరాల్లో వివిధ పం టలు సాగు చేస్తున్నట్లుగా అధికారులు గుర్తించారు. ఇందులో ప్రధానం గా వరి పంట 2,97,059 ఎకరాల్లో సాగవుతోంది. మొక్కజొన్న 27,014 ఎక రాలు, మామిడి 36,315 ఎకరాల్లో, నువ్వులు 8,628 ఎకరాలు, పసుపు 8,016 ఎకరాలు, మిరప 1,253 ఎకరాలు, జొన్న 1,056 ఎకరాలు, చెరుకు 880 ఎకరాలు, వేరుశనగ 554 ఎకరాలు, కూరగాయలు 850 ఎకరాలు, ఇ తర పంటలు 863 ఎకరాల్లో సాగు అవుతున్నట్లు అధికారులు గుర్తించారు.

● ఆరుతడి పంటలు అంతంతమాత్రమే...

జిల్లాలో ఆరు తడి పంటలు అంతంత మాత్రంగానే సాగు అవుతు న్నాయి. పప్పు దినుసులు, నూనె గింజలు, వాణిజ్య పంటలను కేవలం 30 వేల ఎకరాల్లోపు మాత్రమే సాగు చేస్తున్నారు. యాసంగిలో వరి సాగు కాకుండా ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సూచించినప్పటికీ రైతులు ఎక్కువగా వరిని ఎంచుకున్నారు. పుష్కలంగా నీటి లభ్యత ఉన్న ప్రాం తాల్లోనే వరిని సాగు చేయాలని, ఇతర ప్రాంతాల్లో ఆరుతడి పంటలు వేసుకోవాలని అధికారులు సూచించారు. ఆరుతడి పంటలకు ప్రధానంగా అడవి పందులు, కోతుల బెడద, పంట చేతికి వచ్చే సమయంలో అమ్మేందుకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో రైతులు ముందుకురావడం లేదు.

● తగ్గుతున్న భూగర్భ జలాలు..

జిల్లాలో భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గుముఖం పడుతున్నాయి. వేసవి జోరందుకోకముందే అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడం భూగర్బ జలాలపై ప్రభావం చూపుతున్నాయి. గత యేడాది ఫిబ్రవరి మాసంతో పోల్చితే ప్రస్తుత యేడాది ఫిబ్రవరిలో భూగర్భజలాలు తగ్గా యి. గత యేడాది ఫిబ్రవరిలో సగటున 4.78 మీటర్ల లోతులో భూగర్బ జలాలు ఉండగా, ప్రస్తుత యేడాది ఫిబ్రవరి చివరి వారంలో 4.93 మీట ర్లకు జలమట్టం తగ్గింది. బీర్‌పూర్‌లో 3.01 మీటర్ల లోతులో భూగర్బ జ లాలు ఉండగా, బుగ్గారంలో 5.52 మీటర్లు, ధర్మపురిలో 7.20 మీటర్లు, ఎండపల్లిలో 7.67 మీటర్లు, గొల్లపల్లిలో 5.56 మీటర్లు, జగిత్యాల రూరల్ లో 3.06 మీటర్లు, జగిత్యాల అర్బన్‌లో 7.09 మీటర్లు, పెగడపల్లిలో 3.06 మీటర్లు, రాయికల్‌లో 2.79 మీటర్లు, సారంగపూర్‌లో 5.58 మీటర్లు, వెల్ల టూరులో 3.38 మీటర్లు, కొడిమ్యాలలో 8.61 మీటర్లు, మల్యాలలో 5.89 మీటర్లు, ఇబ్రహీంపట్నంలో 2.50 మీటర్లు, కోరుట్లలో 8.61 మీటర్లు, మ ల్లాపూర్‌లో 7.05 మీటర్లు, బీమారంలో 3.54 మీటర్లు, కథలాపూర్‌లో 2.56 మీటర్లు, మేడిపల్లిలో 2.76 మీటర్లు, మెట్‌పల్లిలో 4.40 మీటర్ల లోతులో భూగర్బ జలాలున్నాయి.

● కొనసాగుతున్న కాకతీయ కాలువ ద్వారా నీటి సరఫరా...

జిల్లాలో పలు మండలాల్లో యాసంగి సాగుకు అవసరమైన నీటి సరఫరాను శ్రీరాంసాగర్ ప్రాజెక్టు అధికారులు కాకతీయ కాలువ ద్వారా వారబందీ పద్ధతిలో అందిస్తున్నారు. ప్రస్తుతం కాకతీయ కాలువ ద్వారా 3,500 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. దీనికితోడు వరద కాలు వలో సైతం నీరు ఉంటుండడంతో రైతులకు సాగు నీరు అందుతోంది. నా న్ ఆయకట్టు ప్రాంతాల్లో రైతులు సాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఉష్ణోగ్రతలు ఇదే విధంగా కొనసాగి భూగర్బ జలాలు తగ్గితే ముమ్ముందు రైతులకు సాగునీటి ఇక్కట్లు తలెత్తే అవకాశాలున్నాయి. పలు ప్రాంతాల్లో సాగు నీరు లేకపోవడం వల్ల పంటల సాగు రైతులు ఇబ్బం దుల పాలవుతున్నారని పలువురు అంటున్నారు.

జిల్లాలో ముమ్మరంగా యాసంగి సాగు

- బి. వాణి, జిల్లా వ్యవసాయ అధికారిణి



ప్రస్తుత యాసంగిలో జిల్లా వ్యాప్తంగా సాగు ముమ్మరంగా జరుగుతోం ది. జిల్లాలో సుమారు 3.82 లక్షల ఎకరాల్లో రైతులు వివిధ పంటలను సా గు చేస్తున్నారు. ఇందులో అగ్రస్థానంలో వరి పంట సాగవుతోంది. జిల్లా లోని అన్ని క్లస్టర్ల పరిధిలో వ్యవసాయ అధికారులు పర్యటించి సాగు లె క్కలను తేల్చారు. రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఎప్పటి కప్పుడు అందిస్తున్నాము.

మహిళా అభ్యున్నతికి కట్టుబడి ఉంటాం

ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



చైర్ పర్సన్‌ను సన్మానిస్తున్న విప్ లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని, ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కు మార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్‌లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నారి న్యాయ సమ్మాన్ సమ్మేళ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విప్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు పెద్దపీ ట వేసి అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విసిగి పోయిన ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధి కారంలోకి తీసుకరావడంతో మహిళల పాత్ర మరిచిపోలేనిదన్నారు. అనంత రం బల్దియా చైర్ పర్సన్ అడువాల జ్యోతి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురా లు విజయ లక్ష్మి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వంలో మహిళలపై దాడులు రో జు రోజుకూ ఎక్కువవుతున్నాయని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గు ణపాఠం చెప్పాలన్నారు. అనంతరం మహిళా దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. కేక్ కట్ చేసి మహిళలను షాలువాలతో ఘనంగా సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత, నాయకురాళ్లు గోపి మాధవి, మచ్చ కవిత, బింగి సుమ, సోగ్రాబి, చెరుకు పద్మ, చిట్ల లత, రూప, రజిత, శిరీష తదితరులు ఉన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : ఎమ్మెల్సీ

ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మె ల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కు ని చైర్ పర్సన్ అడువాల జ్యోతి ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో బైక్ ర్యా లీ ని నిర్వహించారు. జీవన్‌రెడ్డి హాజరై బైక్ ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. కీ లక పదవుల్లో రాణిస్తున్న మహిళలు రాజకీయంగా మరింత ఎదగాలన్నారు. అనంతరం చైర్ పర్సన్ జ్యోతి మాట్లాడుతూ దేశస్థితి గతులను మార్చడంలో మహిళలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారన్నారు. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి, నాయకురాళ్లు పిప్పరి అనిత, లత ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి

రాయికల్, ఫిబ్రవరి 10: సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి భాషా పండితుల పదోన్నతులు, టెట్ మినహాయింపులు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన నని టీపీసీసీ అధికార ప్రతినిధి, మేనిఫెస్టో సభ్యులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనాన్ని భాషా పండితుల పక్షాన హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్య దర్శి వేల్పుల స్వామి యాదవ్ టీపీసీసీ అధికార ప్రతినిధి గాల్‌రెడ్డి హర్షవర్ధ న్‌రెడ్డి, సభాధ్యక్షుడు ఎండీ అబ్దుల్లాలను పుష్పగుచ్ఛం అందించి సన్మానం చే శారు. సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, సు మారుగా 30 ఏళ్లుగా భాషా పండితులు సమాన పనికి సమాన వేతనం స మాన గౌరవం లభించక వెట్టిచాకిరి, శ్రమ దోపిడీకి గురవు తూ ఆత్మగౌరవం చంపుకుని పని చేస్తున్నారని అన్నారు. భాషా పండితులకు న్యాయం చేయాల ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కృష్ణ, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు వివేక్ భవానీ, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కనకయ్య, విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

కష్టానికి గుర్తింపే మహిళా దినోత్సవం

బల్దియా చైర్ పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : ఎందరో వనితల కష్టానికి గుర్తింపే అంతర్జాతీయ మహిళా దినోత్సవమని జగిత్యాల బల్దియా చైర్ పర్సన్ అడు వాల జ్యోతి అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం పలు వార్డుల్లో మహిళా సం ఘాలతో పాటు కిట్టీ పార్టీల సభ్యులు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పలు కార్యక్రమాలకు జ్యోతి హాజరై వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను షాలువాలతో ఘనంగా సన్మానించారు. మహిళలు ఐకమత్యంతో ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి, పిప్పిరి అనిత, బింగి సుమ, చిట్ల లత తదితరులు ఉన్నారు. అలాగే బుగ్గారం మండల కేంద్రానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టడాన్ని హర్షిస్తూ షాలువా లతో సన్మానించి అభినందించారు.

కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే

జగిత్యాల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ ఆదివారం మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని నివాసంలో కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జగిత్యాల నియోజక వర్గంలో అభివృద్ధి, బీఆర్ఎస్ కార్యక్రమాలను ఆయన దృ ష్టికి తీసుకవెళ్లారు.

12న వేలం

ధర్మపురి, మార్చి 10: ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పరిధిలో నిరుపయోగంగా ఉన్న అ ల్యూమినియం గిన్నెలు, ఖాళీ నూనె డబ్బాలు, బెల్లం, మిశ్రమ బియ్యాన్ని ఈ నెల 12న బహిరంగ వేలం పాట ద్వారా విక్ర యించుట కోసం నిర్ణయించినట్లు ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు రూ 2000 డిపాజిట్ చెల్లించాలని కోరారు. వివరాల కోసం కార్యాల యం పని వేళలో సంప్రదించాలని కోరారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

ధర్మపురి, మార్చి 10: పట్టణంలోని చైతన్య భారతి వి ద్యానికేతన్ హైస్కూల్‌లో 2023-2024 పదవ తరగతి వి ద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా ని ర్వహించారు. విద్యార్థులచే నిర్వహించబడిన డ్యాన్స్‌లు గంటల తరబడి పేరెంట్స్‌ను ఆకట్టుకున్నాయి. హైస్కూల్ లో నిర్వహించిన విద్యార్థుల డ్యాన్స్‌లను అధ్యాపకులు తి లకించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య భారతి విద్యానికేతన్ హైస్కూల్ కరస్పాం డెంట్ సంగనభట్ల రామకిష్టయ్య, అధ్యాపకులు, పేరెంట్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో ఉండాల్సిన నీరు రైతుల కళ్లల్లో ఉంది

మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



ఎండిన పొలాలను రైతులతో కలిసి పరిశీలిస్తున్న మాజీ మంత్రి

ఎండపల్లి, మార్చి10: పంట పొలాల్లో ఉండాల్సిన నీరు రైతుల కళ్లలో మిగిలిం దని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం మండలంలోని మారే డుపల్లి, ముంజంపల్లి, ఉండెడ్ గ్రామ రైతులతో కలిసి ఎండిన పంట పొలాలను పరిశీలించారు. పంట పొలాలకు సాగు నీరు వెంటనే విడుదల చేయాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. ఎండిన పొ లాలను చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని, తెలంగాణ ప్రభుత్వంలో ఒక్క గుంట పంట కూడా ఎండి పోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంపై ఆరోపణలు చేయడమే కానీ అభివృద్ధి వైపు దృష్టి సారించడం లేదన్నారు. రైతు ల ఉసురు ప్రభుత్వానికి తప్పక తలుగుతుందన్నారు. గత ప్రభుత్వం రైతుల కోసం కాలువ ద్వారా నీరు వారబందీ పద్ధతిలో వదిలిందని, అవి సరిపోకుంటే ప క్కనే వేంనూర్ పంప్‌హౌజ్ ద్వారా మోటర్‌లను ప్రారంభించి రైతులకు అందిం చామన్నారు. ప్రస్తుతం భుగర్భ జలాలు అడుగంటడం, ఎండిన పొలాలు చూస్తే చాలా బాధేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చే యాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మెన్ దావ వసంత, మండల అధ్యక్షుడు సింహాచలం జగన్, వ్యాళ్ల రాంరెడ్డి, గాజుల మల్లే శం, రాజిరెడ్డి, మ్యాన రాయమల్లు, గంధం రవి పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి

వెల్గటూర్: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో విజయం సాధించేందుకు బీఆర్ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వెల్ల టూర్ మండల బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆదివారం సన్నాహక సమావే శం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్‌కు టికెట్ లభించడంతో బీఆర్ఎస్ నాయకులు ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ మూడు నెలలు గడువకముందే ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వస్తోందని పే ర్కొన్నారు. ధర్మపురి ఎమ్మెల్యేగా, మంత్రిగా గ్రామాల అభివృద్ధికి కోట్లు వెచ్చించా నని తెలిపారు. అయినా కొంత మంది పార్టీ ద్రోహుల వలన తాను ఎమ్మెల్యేగా ఓడిపోయాయనన్నారు. ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీ అధికరంలోకి వ చ్చిందని త్వరలోనే కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. తన గెలుపు తమ గెలుపుగా ప్రతీ కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు. సీఎం గా కేసీఆర్ లేక పోవడాన్ని ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మి లింగయ్య, జూపాక కుమార్, గాజుల మల్లేశం, మెతుకు స్వామి, రాజేష్, సాగర్, నర్సింగారావు, సుధాకర్‌రావు, జగన్, మనీష్, కొ మురయ్య, పొడేటి రవి, ఎల్లయ్య, రియాజ్ పాల్గొన్నారు.

బీజేపీని గెలిపిస్తేనే పంచాయతీలకు నిధులు

● బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్



మల్యాలలో ప్రజలతో బండి సంజయ్

మల్యాల, మార్చి 10: దేశ భవిష్యత్తును నిలబెట్టే ఈ ఎన్నికల్లో మోదీని ప్రధానమంత్రిని చేయడంతో పాటు బీజేపీ ఎంపీలను అత్యధికంగా గెలిపి స్తేనే పంచాయతీలకు నిధులు వస్తాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యద ర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. మల్యాల మండలంలోని తా టిపల్లి, తక్కళ్లపల్లి, మ్యాడంపల్లి, మల్యాల, ముత్యంపేట, పోతారం, మ ద్దుట్ల గ్రామాల్లో ఆదివారం ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సంద ర్భంగా సంజయ్ మాట్లాడుతూ తాము రాముని గురించి మాట్లాడితే కాం గ్రెస్, బీఆర్ఎస్‌లు ఓర్వలేకపోతున్నాయని ఆయా పార్టీలు ఔరంగజేబు గు రించి మాట్లాడుతారని విమర్శించారు. కాంగ్రెస్ మైనార్టీ డిక్లరేషన్ అని, బీఆర్ఎస్ ఎంఐఎంతో చెట్టాపట్టాలు వేసుకుంటున్నాయని అలాంటప్పుడు హిందువుల తరుపున కొట్లాడాలి కాబట్టి తాము రాముని గురించి మా ట్లాడుతున్నామని అన్నారు. ప్రజల కోసం తాము పోరాడి వందల కేసులు నమోదైతే ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కు ఓటు వేయడం సరికాదన్నారు. కే సీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తాము ఇస్తామ ని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసే య త్నం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించు కోవాలంటే మంగళవారం జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆరు గ్యారంటీ ల అమలు, మహాలక్ష్మి, మోనిఫెస్టో హామీలకు నిధులు మంజూరు చే స్తూ ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేటీఆర్ సీఎం కాకపోతే కేటీ ఆర్ అనామకుడిని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుపై చర్చ జరుగుతుంటే కేసీఆర్ పార్లమెంట్‌కు వెళ్లి ఓటు వేయకుండా ఫాంహౌజ్‌లో పడుకుంటే సిగ్గు లేకుండా తాను పార్లమెంట్‌కు వెళ్లలేదని, ప్రశ్నలు అడుగలేదని, పై సా తేలేదని కేటీఆర్ కండకావరంతో మాట్లాడుతున్నాడని సంజయ్ అ న్నారు. తన గురించి తెలుసుకోవాలంటే లోక్‌సభకు వెళ్లి వివరాలు తెలు సుకోవాలని కేటీఆర్‌కు సూచించారు. కేసీఆర్ కరీంనగర్‌లో రేపు కదనభేరి పేరిట సభ ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రజలంతా అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను చీపురుతో ఊడ్చిపారేసినా తీరు మారలేదని, హా మీల అమలు చేయలేదని కరీంనగర్ సభలో కేసీఆర్ చెబుతూ ముక్కు నే లకు రాసి ప్రజలకు క్షమాపణ చెబితే తప్ప ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే ప రిస్థితి లేదన్నారు. బీఆర్ఎస్ ఎంపీగా పని చేసిన వినోద్‌కుమార్ లోక్ సభ నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ప్రసాద్ పథ కంలో వేములవాడ, కొండగట్టు, ధర్మపరి పుణ్యక్షేత్రాలను తాను చేర్చితే కేసీఆర్ అడ్డుకున్నాడని విమర్శించారు. ఈ యాత్రలో మాజీ ఎమ్మెల్యే బొ డిగే శోభ, జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సత్యనారాయణరావు, బింగి వేణు నాయకులు శ్రావన్, బొట్ల ప్రసాద్, కొల్లూరి గంగాధర్, గాజుల మల్లేశం, గుండేటి గంగారాం, జనగాం రాములు, సురేష్, రమేష్, సామ మహిపాల్‌రెడ్డి, గుర్రం శ్రీధర్‌గౌడ్, పన్నాటి మల్లేశం, వనిత, రాజు, మల్లేశం యాదవ్, రమేష్ పాల్గొన్నారు

రాముడి పేరు వింటేనే కాంగ్రెస్ బీఆర్ఎస్‌కు వణుకు

కొడిమ్యాల: రాముడి పేరు వింటేనే కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు వణుకు పుడుతోందని బీజేపీ జాతీయ ప్రధాన కా ర్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ అన్నా రు. ఆదివారం రాత్రి మండలంలోని నాచుపల్లి, కొడి మ్యా ల, చెప్యాల, నల్లగొండ గ్రామాల్లో ప్రజాహిత యాత్ర నిర్వ హించారు. మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ఎంపీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారం టీలను అమలు చేసాకే ఓట్లు అడుగాలని ప్రజలు నిల దీ యాలని కోరారు. కరీంనగర్ ఎంపీగా తాను ఏనాడు ఏమి పార్లమెంట్‌లో మాట్లాడలేదని మాట్లాడిన ఎంపీ వినోద్ కు మార్ ఏమి సాధించాడని ప్రశ్నించారు. కరీంనగర్-జగిత్యా ల, కరీంనగర్ వరంగల్, ఎల్కతుర్తి-సిద్దిపేటరోడ్ల విస్తరణ కు నిధులు ఎందుకు తీసుకరాలేదని ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కేటీఆర్ కాకపోతే కుక్క కూడ కానదన్నారు. కరీంనగర్ ఎంపీ పరిధిలో అభివృది కోసం రూ.12వేల కోట్లు కేంద్ర ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు. బాంబులను పేల్చడానికి పీఎఫ్ఐకి కాంగ్రెస్, బీ ఆర్ఎస్ పైసలు ఇచ్చిన చరిత్ర ఉందన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీ లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హమీలను నెరవేర్చ లేద న్నారు. మరో ఆరు రోజుల్లో ఎన్నికల కోడ్ వస్తుందని అది సాకుగా చూపి హామీలు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తుదన్నారు. కరీంనగర్ రైల్వే పనులకు కేంద్రం నుంచి 154 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి తీసుక వచ్చినట్లు తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్ని కలలో మరో సారి కమలం పువ్వు గు ర్తుకు ఓటు వేసి కరీంనగర్ ఎంపీగా తనను మెజార్టీతో గెలిపించాలని కో రారు. అంతక ముందు అంబేద్కర్, శివాజీ, వివేకానంద, గాంధీ విగ్రహా లకు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే శోభ, బీజేపీ మండల అధ్యక్షుడు రేకులపల్లి రవీందర్‌రెడ్డి, బీజేపీ నాయకులు రాజేశం, పద్మజనార్దన్, నాగరా జు, రాకేష్, నరేష్, శ్రీనివాసరెడ్డి, గౌతంరెడ్డి, రాంచందర్‌రావు, అంజయ్య, సాయిబాబా, శంకర్, శేఖర్, రాకేష్ పాల్గొన్నారు.



కొడిమ్యాలలో మాట్లాడుతున్న ఎంపీ సంజయ్‌కుమార్

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ఇల్లందకుంట, మార్చి 10: మానేరు పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్సై రాజకుమార్ తెలిపారు. ఆదివారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా కనగర్తి గ్రామం మీదుగా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

- మరో ముగ్గురికి అస్వస్థత
- బోరు మోటారు దించే క్రమంలో ఘటన

కోనరావుపేట, మార్చి 10: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం బావుసాయిపేటలో ఆదివారం విద్యుదాఘాతంతో పంబాల భూమయ్య (35) అనే రైతు మృతి చెందాడు. మరో ముగ్గురు అస్వస్థతకు గురయ్యారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం బావుసాయిపేటలోని తిక్కుల భూమయ్యకు చెందిన వ్యవసాయ భూమి వద్ద బోరు బావిలో మోటారు దించడానికి రైతులను తీసుకెళ్లాడు. మోటారు



భూమయ్య(ఫైల్)

దించుతున్న క్రమంలో పైన ఉన్న విద్యుత్ తీగలు బోరు బావి పైపునకు తగలడంతో నలుగురు రైతులు విద్యుదాఘాతానికి గురయ్యారు. వారిలో పంబాల భూమయ్య అనే రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. పంబాల రాజు, కర్నాల మహేష్, తుపాకుల శ్రీనివాస్ అస్వస్థతకు గురవగా అక్కడే ఉన్న మరి కొంతమంది రైతులు వేములవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకొని రైతు కుటుంబాలను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. మృతి చెందిన పంబాల భూమయ్యకు భార్య అనిత, కుమారుడు రేశ్వంత్, కూతురు గౌతమి ఉన్నారు.

రోడ్డుపై ధర్నా.. పోలీసు విధులకు ఆటంకంపై కేసు

కరీంనగర్ క్రైం, మార్చి10: కరీంనగర్‌లోని రాంనగర్ చౌరస్తాలో ఆదివారం రాత్రి స్థానికులు కొందరు ధర్నాకు దిగారు. డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీల సందర్భంలో ట్రాఫిక్ పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ రోడ్డుపై బైఠాయించి వాహనాల రాకపోకలను అడ్డుకున్నారు. రెండో టౌన్ సీఐ రమేశ్ సంఘటనా స్థలానికి వెళ్లి ధర్నాను విరమింపజేశారు. ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన కొందరు తమ వాహనాలను ఇవ్వాలని పోలీసులతో వాగ్వాదం చేస్తూ విధులకు ఆటంకం కలిగించారని రెండో టౌన్ సీఐ రమేశ్ తెలిపారు. పోలీసుల విధులను ఆటంకపరిచినందుకు ఇద్దరిపై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు. పట్టుకున్న వాహనాలను టౌన్‌కు తరలించినట్లు తెలిపారు.

గోపాల్‌రావుపేటలో చోరీ

రామడుగు, మార్చి 10: మండలంలోని గోపాల్‌రావుపేటలోని ఓ ఫొటో అండ్ వీడియో షాపులో శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. గోపాల్‌రావుపేట బస్టాండ్ వద్ద మధు అనే యువకుడు ఫొటో స్టూడియోతో పాటు గడియారాల షాపును నిర్వహిస్తున్నాడు. షాపు యజమాని ఆదివారం ఉదయం షాపును తీసేందుకు వెళ్లగా వెనుక తలుపు తీసి ఉండడాన్ని గమనించాడు. దుకాణంలో వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో కౌంటర్‌లో చూడగా రూ. 10,500 కనబడలేదు. దీంతో పాటు దుకాణంలో ఉన్న 20 గడియారాలు చోరీకి గురి అయినట్లు గమనించి పోలీసులకు సమాచారం అందించాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై సురేందర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమీపంలోని నాలుగైదు దుకాణాల షాపుల తాళాలను పగుకొట్టేందుకు ప్రయత్నించగా అవి రాకపోవడంతో వెళ్లిపోయినట్లు ఆయా దుకాణాల యజమానులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కరీంనగర్ క్రైం, మార్చి 10: కరీంనగర్‌లోని పాతబజారులో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పాతబజారుకు చెందిన శివరవీందర్(64), ఆయన తల్లి శివసువర్ణ(85)లకు తీవ్ర గాయాలయ్యాయని ఒకటో టౌన్ పోలీసులు తెలిపారు. రాఘవేంద్రనగర్ నుంచి ద్విచక్ర వాహనంపై పాతబజారుకు వెళ్తుండగా ఒక ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీకొట్టిందని తెలిపారు. గాయపడిన ఇద్దరిని 108లో ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తరువాత ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని పోలీసులు తెలిపారు.

చదరంగ పోటీలకు స్పందన

కరీంనగర్ స్పోర్ట్స్, మార్చి 10: జీనియస్ చెస్ అకాడమి, తెలంగాణ డెమోక్రటిక్ చెస్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం జీనియస్ చెస్ అకాడమిలో నిర్వహించిన మహిళల ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలకు విశేష స్పందన లభించింది. ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 65 మంది పాల్గొని ప్రతిభ చాటారు. ప్రైమ్ కిడ్నీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ చాందిని పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమి వ్యవస్థాపకుడు కనకయ్య, డాక్టర్ కృష్ణ చైతన్య, భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగరాజు, సైకియాట్రిస్ట్ అనిత తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ ఉద్యోగి ఉండేలా చర్యలు చేపట్టాలి

సీఎంను కోరిన డిప్యూటీ కలెక్టర్ల, రాష్ట్ర తహసీల్దార్ల అసోసియేషన్లు

హైదరాబాద్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థలను బలోపేతం చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని డిప్యూటీ కలెక్టర్ల, రాష్ట్ర తహసీల్దార్ల అసోసియేషన్ల సభ్యులు కోరారు. ఆదివారం డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వి.లచ్చిరెడ్డి, కె. రామకృష్ణ, ఎస్.ఆర్ సరిత, తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.రాములు, రమేశ్ పాక, అసోసియేట్ ప్రెసిడెంట్ పూల్‌సింగ్ సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, పూర్వ వీఆర్‌ఓ, వీఆర్‌ఏల పెండింగ్ సమస్యలు, తహసీల్దార్ల అద్దె వాహనాలకు బిల్లుల చెల్లింపు, క్యాడర్ బలోపేతం, తదితర అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత రెవెన్యూ డివిజన్లు, మండలాలు పెరిగినా.. రెవెన్యూ ఉద్యోగుల సంఖ్య పెరగలేదని చెప్పారు. దీంతో ఉన్న ఉద్యోగుల మీదనే పని భారం పడుతోందని, జిల్లాలు, మండలాలు, రెవెన్యూ డివిజన్లకు అనుగుణంగా క్యాడర్‌ను పెంచాలని సీఎంను కోరారు. ప్రతి గ్రామంలోనూ రెవెన్యూ ఉద్యోగి ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జీఏడీ పరిధిలోని అదనపు కలెక్టర్ల పోస్టుల వ్యవహారాన్ని రెవెన్యూ విభాగ పరిధిలోకి తేవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ల ప్రతినిధులు తెలిపారు.

నేటి నుంచి లక్ష్మీనృసింహుడి బ్రహ్మోత్సవాలు

- తొలిరోజు పూజల్లో పాల్గొననున్న సీఎం
- పట్టు వస్త్రాలు, తలంబ్రాల సమర్పణ



లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో విద్యుద్దీపాల వెలుగులు

యాదగిరిగుట్ట, మార్చి 10: యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నృసింహస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10గంటలకు ప్రధానాలయ ముఖ మండపంలో అర్చక, వేదపండితుల బృందం సంప్రదాయరీతిలో లక్ష్మీనృసింహుల తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. తొలిరోజు వైదిక పూజల్లో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనున్నారు. ఆయన సోమవారం ఉదయం 9గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడి నుంచి కాన్వాయ్‌లో కొండపైకి చేరుకుని వీవీపీ అతిథి గృహంలో కాసేపు విశ్రాంతి తీసుకుంటారు. 9.30గంటలకు ప్రధానాలయంలో స్వయంభువులను దర్శించుకుంటారు. స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున దేవస్థాన అధికారులకు అందజేస్తారు. ఉదయం 11గంటలకు రేవంత్ హెలికాప్టర్‌లో భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి బయల్దేరివెళతారు. సీఎం రేవంత్ పర్యటన నేపథ్యంలో కొండ కింద పాత గోశాల ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్ వద్ద పనులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదివారం పరిశీలించారు. బ్రహ్మోత్సవాల తొలిరోజు పూజల్లో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం భట్టి, పలువురు మంత్రులు పాల్గొంటారని అధికారులు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఈసారి రూ.1.60కోట్లు కేటాయించామని, అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో రామకృష్ణారావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 18న జరిగే తిరుకల్యాణోత్సవంలో భక్తులు పాల్గొనే విధంగా 600 టికెట్లను విక్రయిస్తామని, ఒక్కో టికెట్ ధర రూ.3వేలని తెలిపారు. కాగా, బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 17న రాత్రి ఎదుర్కోలు, 18న రాత్రి తిరుకల్యాణోత్సవం, 19న రాత్రి దివ్య విమాన రథోత్సవ ఘట్టాలను నిర్వహిస్తారు. ఈ నెల 20న మహాపూర్ణాహుతి, చక్రతీర్థ స్నానం ఉంటుంది. 21వ తేదీన అష్టోత్తర శతఘటాభిషేకం, పండిత సన్మానంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమవుతాయి.

లోకం తీరు



ఉద్యోగులకు ఏడో గ్యారెంటీ!

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల డీఏ, పీఆర్సీపై త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. ఆదివారం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో ఎంసీహెచ్‌ఆర్డీలో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇన్ని రోజులూ ఆయా ప్రభుత్వ ఉద్యోగ సంఘాలకు గౌరవ అధ్యక్షులుగా ఉన్నది కేసీఆర్ కుటుంబమేనన్నారు. నిర్బంధాలతో పాలన సాగిస్తామనుకోవడం వారి భ్రమ అని, సమస్యలకు చర్చలే పరిష్కారం తప్ప.. నిర్బంధాలు కావని అన్నారు. ప్రభుత్వంపై ఉద్యోగులకు విశ్వాసం కల్పించడానికే చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఇప్పటికే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించామని గుర్తు చేశారు. మంత్రివర్గ ఉపసంఘం శాఖల వారీగా సమావేశం నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటుందని, సంఘాలతో చర్చించకుండా నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. ఉద్యోగుల డీఏతో పాటు ఇతర అంశాలపై మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని, వివిధ శాఖల్లో ఉన్న 1100 మంది రిటైర్డ్ ఉద్యోగుల కొనసాగింపుపైనా త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలకు ఉచితంగా విద్యుత్తు ఇచ్చే విషయంలోనూ క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కిందిస్థాయి సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. ఉద్యోగులకు ఒకటో తారీకునే జీతాలు వేసినా తాము ప్రచారం చేసుకోవడం లేదన్నారు. రోజుకు 18 గంటలు పనిచేస్తూ పాలనను గాడిలో పెడుతున్నామని చెప్పారు.



తెలంగాణ బాపు కేసీఆర్ కాదు..

మాజీ సీఎం కేసీఆర్ తనకు తాను తెలంగాణ బాపుగా చెప్పుకొంటున్నారని, అలా చెప్పుకోవడానికి కనీస పోలిక ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ బాపు, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ అని, తెలంగాణ ఆత్మను గౌరవించకపోతే సమాజం మనల్ని క్షమించదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఆదాయం పడిపోతే.. మద్యంపై వచ్చే ఆదాయంపైనే ఆధారపడేలా కేసీఆర్ పాలన సాగిందని విమర్శించారు. విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని రేవంత్ అన్నారు. రక్తం చిందించకుండా తెలంగాణ సాధించామని కేసీఆర్ పచ్చి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు. కేసీఆర్ కుటుంబంలో ఎవరి రక్తమూ చిందలేదని, కానీ.. కానిస్టేబుల్ కిష్టయ్య లాంటివారు రక్తాన్ని చిందించారని, శ్రీకాంతాచారి లాంటివారు మాంసపు ముద్దలయ్యారని అన్నారు. టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్‌ను శాసన మండలికి తప్పక పంపుతామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయన ఎమ్మెల్సీగా ఉంటే శాసనమండలికి గౌరవమన్నారు. ఈ విషయంపై గవర్నర్ తమిళిసైతో మాట్లాడతానన్నారు. ఈ సమావేశంలో మంత్రి డి.శ్రీధర్‌బాబు, కోదండరామ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

టీచర్లు, ఉద్యోగులలో సంతోషం..

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పదేళ్ల తర్వాత ముఖ్యమంత్రి ముఖాముఖి సమావేశం కావడం పట్ల ఆయా సంఘాలు సంతోషం వ్యక్తం చేశాయి. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు ప్రత్యేక చొరవతో ఏర్పాటైన ఈ సమావేశంలో.. ప్రధాన డిమాండ్లను సీఎం దృష్టికి టీజీవోఏ తీసుకెళ్లింది. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏల్లో మూడింటిని ఇవ్వాలని, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరింది. వీటితోపాటు పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న హెల్త్ కార్డులను వెంటనే ఇవ్వాలని, పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాలని విన్నవించింది. కాగా, ముఖ్యమంత్రి రెండు గంటలపాటు తమ సమస్యలపై మాట్లాడమే కాకుండా ఎంతో ఓపికగా విన్నారని సంఘాల నేతలు తెలిపారు. గతంలో కనీసం సమస్యలు వినే పరిస్థితి కూడా ఉండేది కాదన్నారు. కాగా, వైద్యశాఖలో పని చేస్తున్న మెడికల్ సూపరింటెండెంట్, ప్రిన్సిపాల్ అందరినీ బదిలీ చేయాలని మెడికల్ జేఏసీ.. ముఖ్యమంత్రిని కోరింది. ఉస్మానియాకు కొత్త భవనం కట్టాలని, అశాస్త్రీయంగా ఉన్న మెడికల్ కాలేజీల సంఖ్యను తగ్గించాలని సూచించింది. ఆస్పత్రుల్లో విధులకు వచ్చే నర్సులు దుస్తులు మార్చుకునేందుకు కనీసం రూమ్‌లు లేని విషయాన్ని నర్సుల అసోసియేషన్ సీఎం దృష్టికి తీసుకెళ్లింది. ఇక సాధారణ బదిలీలు, పదోన్నతులు, 317 సమస్యను పరిష్కరించాలని, ఉపాధ్యాయ, ఉద్యోగుల సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణపై ఆయా సంఘాల ప్రతినిధులు సీఎంకు వినతి పత్రం ఇచ్చారు. ప్రధానంగా టీచర్లకు సంబంధించిన మల్టీజోన్, స్పౌజ్ సమస్యలు, స్థానికత, బదిలీలు, ఆరోగ్య బీమా, పెండింగ్ డీఏ లాంటి సమస్యలను వివరించారు. కాగా వినతి పత్రాలను కొన్నింటిని సీఎం నేరుగా తీసుకున్నారు.

సీఎంకు పీఆర్‌టీయూ నేతల కృతజ్ఞతలు

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించడమే కాకుండా సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇవ్వడం పట్ల పీఆర్‌టీయూ నేతలు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారంలోకి వచ్చిన 72 రోజులకే

31వేల ఉద్యోగాలిచ్చాం

మరో గ్యారెంటీకి శ్రీకారం: పొంగులేటి

మాటిస్తే కాంగ్రెస్ మడమ తిప్పదు: సురేఖ

జీవో 3పై కవిత వ్యాఖ్య విడ్డూరం: సీతక్క

వరంగల్, మార్చి 10(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): తాము అధికారంలోకి వచ్చిన 72 రోజుల్లోనే 32వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేసి, యుద్ధప్రతిపాదికన ఉద్యోగ నోటిఫికేషన్లు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువత ఉసురు తీసుకుందని, తాము 11,600 టీచర్ ఉద్యోగాల భర్తీకి మెగా డీఎస్సీ కోసం నోటిఫికేషన్ ఇచ్చామని పేర్కొన్నారు. ఆదివారం హనుమకొండలోని కాకతీయ యూనివర్సిటీలో రూ.68 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు, వరంగల్ నగరంలో రూ.280.85 కోట్లతో చేపట్టిన పనులకు మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే నాలుగు పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సోమవారం భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేస్తామని తెలిపారు. ఒకటో తేదీ నుంచి మూడో తేదీలోపు ఉద్యోగులకు వేతనాలు ఇస్తున్న ప్రభుత్వం తమదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదని మంత్రి కొండా సురేఖ అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని, అందులో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ నగరానికి రూ.260కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. జీవో నంబరు 3కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మాట్లాడడం విడ్డూరమని, అసలు ఆ జీవో ఇచ్చిందే కేసీఆర్ ప్రభుత్వమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. తప్పుడు ప్రచారాలు బంద్ చేసి, నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరించాలని సూచించారు.

భట్టి నాకు ద్రోహం చేస్తున్నారు

- ఖమ్మం టికెట్‌ను అడ్డుకుంటున్నారు: వీహెచ్

న్యూఢిల్లీ, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తనకు ద్రోహం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఖమ్మం లోక్‌సభ సీటు తనకు రాకుండా భట్టి అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఆదివారం ఢిల్లీలోని తెలంగాణభవన్‌లో విలేకరుల సమావేశంలో వీహెచ్ మాట్లాడారు. 'భట్టిని అప్పట్లో ఎమ్మెల్సీని చేయడంలో నాదే కీలక పాత్ర.. భట్టి ఈరోజు పార్టీలో ఈస్థానంలో ఉండడానికి కారణం నేనే.. 2019 వరకు ఖమ్మంలో ప్రతి కార్యక్రమానికి ఆయన నన్ను రమ్మన్నారు.. ఆ తర్వాత పిలవడం మానేశారు. పనిచేసినోడికి ముఖ్యమంత్రి పదవి రావాలని నేను అన్నందుకే నాపై కక్ష కట్టారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ పార్టీ కోసం చాలా కష్టపడ్డారని చెప్పారు. 'రాహుల్‌ఖమ్మం నుంచి పోటీ చేస్తే నేను తప్పుకుంటా.. లేదంటే ఆ సీటుకు నేను అన్నివిధాల అర్హుడిని.. ఖమ్మం టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలుస్తా.. పదవి ఉన్నా లేకపోయినా చనిపోయేవరకు కాంగ్రెస్‌లోనే ఉంటా.. చనిపోయిన తర్వాత పార్టీ జెండా నాపై ఉంటుంది' అని వ్యాఖ్యానించారు.

వీహెచ్‌కు ఖమ్మం టికెటిస్తే కలిసికట్టుగా గెలిపిస్తాం

- నేను అడ్డుపడడం..ఆయన అపోహ: భట్టి

చింతకాని, మార్చి 10: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీదే తుది నిర్ణయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆ కమిటీ నిర్ణయం మేరకే అభ్యర్థుల ఎంపిక ఉంటుదని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో పర్యటించిన భట్టి.. ఎంపీ టికెట్ల కేటాయింపు విషయమై పార్టీ సీనియర్ నేత వి.హనుమంతరావు చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చారు. పార్టీ అధిష్ఠానం వీహెచ్‌కు ఖమ్మం ఎంపీ టికెట్ ఇస్తే జిల్లా మంత్రులు, నాయకులు, కార్యకర్తలు.. అందరం కలసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని చెప్పారు. ఖమ్మం ఎంపీ టికెట్ వీహెచ్‌కు రాకుండా తాను అడ్డుపడటం లేదని.. అది కేవలం ఆయన అపోహ మాత్రమేనన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడిగా వీహెచ్‌కు తన పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతో పాటు రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే తమ తక్షణ కర్తవ్యమన్నారు. లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక విషయంలో అధిష్ఠానం నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని తెలిపారు.

మాకు న్యాయం చేయండి

- 317 జీవో వల్ల బాధితులుగా మారాం
- మంత్రి దామోదరను కలిసిన నర్సులు

గత సర్కారు హయాంలో విడుదల చేసిన జీవో నంబరు 317 వల్ల తాము బాధితులుగా మారామని, తమకు న్యాయం చేయాలని కోరుతూ నర్సులు వైద్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆదివారం ఆయన నివాసంలో కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం నిరంకుశంగా జోనల్ వ్యవస్థను తీసుకొచ్చి తమ జీవితాలతో చెలగాటం ఆడుకుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 317జీవోపై క్యాబినెట్ సబ్ కమిటీలో చర్చించి, అందరికీ న్యాయం చేస్తామనిమంత్రి ఉద్యోగులకు భరోసానిచ్చారు.

పేదింటి పండుగ

నేడు 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ప్రారంభించనున్న సీఎం రేవంత్



హైదరాబాద్, ఖమ్మం/భద్రాచలం, మార్చి 10(ఆంధ్రజ్యోతి): పేదవాడి సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. "ఇందిరమ్మ ఇల్లు" పథకం కార్యరూపం దాల్చనుంది. రాముల వారు కొలువైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం భద్రాచలంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ ప్రాంగణం దీనికి వేదిక కానుంది. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో ఇందిరమ్మ ఇల్లు ఐదోది. అధికారంలోకి వచ్చాక మూడు నెలల్లో నాలుగు పథకాలను అమలు చేసింది. కాగా, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించి మూడు నమూనాలను కూడా సోమవారం ప్రకటించనున్నారు. పథకం అమలుకు అవసరమైన మార్గదర్శకాలను సర్కారు సిద్ధం చేసింది. ఇల్లు లేని అర్హులైన పేదలందరికీ దశలవారీగా వర్తింపజేయనున్నారు. స్థలం ఉన్నవారికి రూ.5 లక్షలు, లేనివారికి స్థలం ఇచ్చి రూ.5 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేయనున్నారు. ఈ మొత్తాన్ని నాలుగు దశల్లో మంజూరు చేస్తారు. ఈ ఏడాదిలో నియోజకవర్గానికి 3,500 చొప్పున 119 నియోజకవర్గాలకు 4,16,500 ఇళ్లను మంజూరు చేయగా.. రిజర్వ్ కోటా (సీఎం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పరిధి)లో మరో 33,500 కేటాయించారు. మొత్తంగా 4.50లక్షల ఇళ్లు మంజూరు కానున్నాయి. తొలి దశలో సొంత స్థలం ఉన్నవారికి అందనుండగా.. స్థలం లేనివారికి రెండో దశలో పథకాన్ని వర్తింపజేస్తారు. ఇంటి నిర్మాణం విషయంలో లబ్ధిదారుదే పూర్తి నిర్ణయం అయినప్పటికీ.. ఆర్‌సీసీ స్ట్రక్చర్‌తో పాటు కచ్చితంగా వంట గది, బాత్‌రూమ్ ఉండాలి. అనంతరం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం కింద నిర్మించినదని తెలిసేలా 'అభయహస్తం' లేదా ప్రత్యేకంగా తయారు చేసే కొత్త లోగోను ఉంచనున్నారు. కాగా బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాల విషయంలో చేసిన తప్పులు ఈసారి జరగకుండా, అర్హులకే పథకం అందేలా మార్గదర్శకాలను ఖరారు చేశారు. ఈ పథకానికి అర్హులైన వారు దాదాపు 30-40 లక్షలమంది ఉండొచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోంది. 'ప్రజాపాలన' దరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తయ్యాక హెచ్చుతగ్గులు ఉండొచ్చని కూడా భావిస్తోంది. దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు అవసరమైతే గ్రామసభల్లోనూ మరోసారి పరిశీలించనున్నారు. గ్రామ సభల్లో వివరాలను నమోదు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ఒక ప్రొఫార్మాను రూపొందించింది.

పథకం కోసం రుణం..

ఇందిరమ్మ ఇల్లు పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం హడ్కో నుంచి రూ.3 వేల కోట్ల రుణం తీసుకోనుంది. ఎన్ని ఇళ్లను ఏయే దశల్లో నిర్మిస్తామనే వివరాలను కూడా తెలిపింది. తొలి శలో గ్రామీణ ప్రాంతాల్లో 57,141, పట్టనాల్లో 38,094 ఇళ్లను నిర్మిస్తామని పేర్కొంటూ ఈ నె 5న జీవో విడుదల చేసింది. దీని ప్రకారం నియోజకవర్గానికి 800 ఇళ్లు అందనున్నట్టు తెలుస్తోంది. ఈ గణాంకాలు, అంచనాలు హడ్కో రుణం కోసం సంబంధించినవేనని సమాచారం. వీటికి మరికొన్ని కలిపి ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయనుంది. 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని మహిళ పేరు మీద అందిస్తారు. ప్రత్యేక పోర్టల్ ద్వారా నిర్మాణాలను పర్యవేక్షిస్తారు. లబ్ధిదారుకి రేషన్ కార్డు కచ్చితంగా ఉండాలి. గతంలో ఇందిరమ్మ ఇల్లు పొంది ఉంటే అనర్హులు. మంజూరైన ఇళ్ల కంటే లబ్ధిదారులు ఎక్కువ ఉంటే.. వారికి మరో విడతలో అందిస్తారు.

సీఎం భద్రాచలం పర్యటన షెడ్యూల్ ఇది..

సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం 12:10 గంటలకు భద్రాచలం రాముడిని దర్శించుకోనున్నారు. 1:30కు వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటుచేసిన సభలో 'ఇందిరమ్మ ఇల్లు' పథకాన్ని ప్రారంభిస్తారు. 2:30 నుంచి 3:30 మధ్య భద్రాచలం ఆలయం, సాగునీటి, దేవాదాయ శాఖ అధికారులతో సమావేశమై సీతారామ, సీతమ్మసాగర్ ప్రాజెక్టుల పనుల పురోగతిపై సమీక్షిస్తారు. సాయంత్రం 4 గంటలకు మణుగూరులో సభకు హాజరవుతారు. 6:10 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి చేరుకుంటారు.

భద్రాచలం రామాలయం అభివృద్ధిపై ఆశ

హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా భద్రాచలం వచ్చిన రేవంత్.. అధికారంలోకి వస్తే ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం హోదాలో ఇప్పుడు భద్రాద్రి అభివద్ధికి వరాలు ప్రకటిస్తారని ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం భద్రాచలం అభివృద్ధికి రూ.100కోట్లు ప్రకటించినా రూపాయీ ఇవ్వలేదు.

అప్పుల రాష్ట్రాన్ని అప్పగించినా హామీలు నెరవేరుస్తున్నాం: తుమ్మల



ఖమ్మంకార్పొరేషన్: ప్రజల సొమ్ము దోచుకోవటమే ధ్యేయంగా పనిచేసిన గత ప్రభుత్వం తమకు అప్పుల రాష్ట్రాన్ని అప్పగించినా సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో సాహసంతో ఎన్నికల హామీలను నెరవేరుస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా బూడిదెంపాడు వద్ద రూ.38.50 కోట్లతో ఖమ్మం-ఇల్లెందు రెండులైన్ల రహదారి నాలుగులైన్లుగా విస్తరణ, అభివృద్ధి పనులకు ఆదివారం మంత్రి శంకుస్థాపన చేశారు. సోమవారం భద్రాద్రి రాముడి సన్నిధిలో సీఎం రేవంత్‌రెడ్డి ఐదో గ్యారెంటీగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారన్నారు. శ్రీశైలం, సాగర్‌లో నీళ్లు లేకపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలే కారణమన్నారు.

బడుల్లో మార్పు రావాల్సిందే!

- మౌలిక సదుపాయాలు కల్పించండి
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పూర్తి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో స్పష్టమైన మార్పు కనిపించాలని.. వాటిపై ప్రజలకు నమ్మకం కలిగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సర్కారీ బడులు, కళాశాలలకు తక్షణమే ఉచిత విద్యుత్ అమలయ్యేలా చూడాలన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ఆదివారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో ఆయా శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష జరిపారు. విద్యార్థులకు యూనిఫామ్‌తో పాటు.. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు, పర్యవేక్షణ బాధ్యతలను స్వయం సహాయక మహిళా సంఘాలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఇతర రాష్ట్రాల ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించి వాటిని రాష్ట్రంలో అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసి.. టీ-శాట్ ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో డిజిటల్ పాఠాలు అందించాలని, బడులపై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటుపై దృష్టిసారించాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రయత్నం చేయాలని, సౌకర్యాలను మెరుగుపరచేందుకు ఎన్నారైల సహకారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలన్నారు. స్కిల్ యూనివర్సిటీ కోసం ఐఎస్‌బీ తరహాలో గవర్నింగ్ బాడీని ఏర్పాటు చేయాలన్నారు. న్యాక్‌పై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టాలన్నారు. సచివాలయం నుంచి కిందిస్థాయి వరకూ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం (ఎఫ్‌ఆర్ఎస్) తీసుకువచ్చే అంశంపై సీఎం చర్చించారు. సమీక్షలో మంత్రి శ్రీధర్‌బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో ఖాకీలు

- ప్రమాదకర గుంతలు పూడ్చిన పోలీసులు



గుంతలు పూడ్చుతున్న పోలీసులు

కొడిమ్యాల, మార్చి 10: లాఠీలు పట్టుకుని.. బందోబస్తు నిర్వహించడం, అల్లర్లు, ధర్నాలు అయినప్పుడు ఖాకీ దుస్తుల్లో ఉండి విధి నిర్వహణలో భా గంగా కాస్త దురుసుగా ప్రవర్తించడం ఇది సాధారనంగా మనం పోలీసుల్లో చూసే కోణం. కానీ ఇక్కడ మాత్రం తాము కూడా సేవా కార్యక్రమాల్లో ముం దుంటాం అన్నట్లు నిరూపించారు పోలీసులు. మాకు సంబంధం లేని పని కదా అని వెళ్లిపోకుండా చొరవ చూపి అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. మండలంలోని దొంగల మర్రి పోలీస్ చెక్ పోస్ట్ నుంచి వేములవాడకు వెళ్లేదారిని ఆనుకొని రోడ్డు సైడ్ ప్రమాదకరంగా ఉన్న గుంతలను ఆదివారం కొడిమ్యాల ఎస్సై ఎస్. సందీప్ ఆధ్వర్యంలో పోలీసులు మట్టిని పోసి పూడ్చివేశారు. నిత్యం వాహనాలు ప్రయాణించే రహదారి కావడంతో గుంతలు గమనించకుండా ఉంటే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశాలు ఉంటాయని గ్రహించి రహదారిపై ఏర్పడ్డ గుంతలను పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో ప్రమాదకరమైన గుంతలు, విరిగిన చెట్లు ఎక్కడైన కనిపిస్తే వాటిని తొలిగించేందుకు ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మనకెందుకులే అని కాకుండా ప్రతి ఒక్క రూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన సూచించారు. గ్రామాలలో యువత శ్రమదానం చేసి రోడ్లకిరువైపుల ఎక్కడ గుంతలు లేకుండా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరుగకుండ ముందు జాగ్రత్తగా గుంతలను పూడ్చి వేయటం పట్ల పలువురు ఎస్సై సందీప్‌ను, పోలీసులకు అభినందనలు తెలిపారు.

నేటి నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు

కొడిమ్యాల, మార్చి 10: మండలంలోని పూడూర్ గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మదేవి జమదగ్ని మహాముని ఆలయంలో సోమవారం నుంచి ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు. కల్యాణ మహోత్సవం, పంచమ వార్షిక కల్యాణ మహోత్సవం, బోనాల పండగను సోమవారం నుంచి 19 వరకు నిర్వహిస్తున్నట్లు పూడూర్ గౌడ సంఘం నాయకులు ఆదివారం తెలిపారు. 11 నుంచి 20 వరకు నిర్వహించే కార్యక్రమాలకు రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని రంగులు వేసి ముస్తాబు చేశారు. 11న అమ్మవారి గంగస్నానం, 12 నుంచి 15 వరకు జోగు, 18న పుట్టదని, లంద, 19న అమ్మవారి కల్యాణం, పట్నాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ నెల 19న ఎల్లమ్మతల్లి పట్నాలకు రాష్ట్ర మంత్రి ప్రభాకర్‌గౌడ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం హాజరవుతారని ఎన్ఎస్‌యుఐ జిల్లా కోఆర్డినేటర్ మాణిక్యం ప్రసూన్‌గౌడ్ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఒకే వేదికపై ఏర్పడ్డ పూర్వ విద్యార్థులు

కోరుట్ల రూరల్, మార్చి 10: పట్టణంలోని శివ నందిని పాఠశాలలో 2004-05లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మండలంలోని వెంకటాపూర్ గ్రామ శివారులోని వేంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నానాటి అనుభూతులను గుర్తు చేసుకున్నారు. తమకు ఆనాడు పాఠశాలు చెప్పిన ఉపాధ్యాయులు చంద్రప్రకాష్, శివ, లక్ష్మణ్, సత్యలక్ష్మిలను సన్మానించారు. ఏటా ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించారు. కార్యక్రమంలో నరేష్, రహులు, నరేందర్, గణేష్ పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని భూషణ్‌రావుపేట గ్రామంలోని జడ్పీ పాఠశాలలో 2002-03లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాలలో ఉన్న సర్వసతి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆనాడు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించి అభినందించారు. పాఠశాల అభివృద్ధి తన వంతు సహ కారం అందిస్తామని తెలిపారు.

వెల్గటూర్: వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007-08లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఒక్క చోట చేరి చిన్ననాటి మధుల జ్ఞాపకాలను పంచుకున్నారు. తమకు అనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో తమ స్నేహితులకు ఏ సమస్య వచ్చినా తోడుగా ఉండాలని తీర్మానం చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్‌శర్మ, నల్ల గొండయ్య, రాజయ్య, శ్రీనివాస్, రాంచంధర్, చంద్రమౌళి, గణేష్, శ్రీనివాస్, రమేశ్ ఆండాళు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా చరణ్

కోరుట్ల, మార్చి 10: కోరుట్ల పట్టణానికి చెందిన ఉరుమడ్ల చరణ్‌ను ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఆదివారం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్ ప్రకటించారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణతో కలిసి ఆయన నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడారు. తన నియమాకానికి సహకారం అందించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పైడిపల్లి సత్యనారాయణ, నిజామాబాదు ఎంపీ అర్వింద్, రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘునందన్‌రావు, నియోజవర్గ కన్వీనర్ సుకేందర్ గౌడ్‌లతో పాటు నియోజకవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కోరుట్ల నుంచి ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధులు భూమి రమణ, మర్రిపల్లి సత్యం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, గిన్నెల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బద్ది పోచమ్మ బోనాలు

కోరుట్ల రూరల్, మార్చి 10: మండలంలోని సంగెం గ్రామంలో ఆదివారం బద్ది పోచమ్మ బోనాలు గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేకం పట్నం వేసి పోతరాజుకు పూజలు చేశారు. మహిళలు గ్రామం నుంచి పోచమ్మ ఆలయం వరకు నెత్తిన బోనాలను పెట్టుకోని శోభాయాత్రగా తరలివెళ్లారు. శోభాయాత్రలో పోత రాజుల నృత్యాలు అక ట్టుకున్నాయి. మహిళలు పోచమ్మకు బోనాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీ పథకాలు ఖచ్చితంగా అమలు

● ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

గొల్లపల్లి, మార్చి10: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల కళ్లలో వెలుగు చూసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని, ఈ క్రమంలో ఎన్ని అవాంతరాలు ఎదురైన ఖచ్చితంగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆదివారం గొల్లపల్లి మండల కేంద్రంలోని జీపీ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య, ఎంపీటీసీలు మధుకర్‌రెడ్డి, ధనవ్వలక్ష్మణ్, కాంగ్రెస్ అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు తిరుపతి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రశుఖర్‌రావు, ప్రత్యేక అధికారి సాయిబాబా, తహసీల్దార్ మహ్మద్ జమీర్ ఆర్ఐ జీవన్ పలు గ్రామాల మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

వైభవంగా దుబ్బ రాజన్న రథోత్సవం

పెద్ద సంఖ్యలో భక్తులు హాజరు
ప్రత్యేక పూజలు చేసిన నాయకులు
ఆలయ కమిటీల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

సారంగాపూర్, మార్చి 10: మండలంలోని శ్రీ దుబ్బరాజన్న రథోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా రథోత్సవాన్ని పూలతో అందంగా చూడ ముచ్చటగా అలంకరిం చారు. అనంతరం రథం ముందు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం ఉత్సవ మూర్తులను రథంపై ఉంచి వేడుకలను ప్రారం భించారు. రథానికి ఇరువైపుల కట్టిన రోప్ సాయంతో భక్తులు రథాన్ని ముందుకు లాగారు. ఆలయ పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహిం చారు. రథం ముందు శివ సత్తుల పూనకాలు, ఒగ్గు కలకారుల విన్యాసాలు, భక్తులు దీటిలు వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. రథోత్సవం సందర్భంగా భక్తులు లక్షల్లో తరలి వచ్చారు. పురవీధుల్లో బిల్డింగ్‌లపై నుంచి బక్తులు వేడుకలను తిలకించారు. ఈ కార్య క్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

అనంతరం బ్రాహ్మణుల వేద మంత్రాల మధ్య ఢమరుక నాదాలు, బైండ్లోళ్ల వాయిద్యాల నడుమ రథాన్ని లాగారు. వేలాది మంది భక్తులు స్వామివారి రథం చుట్టూ చేరి ఓం నమః శివాయ నినాదాలతో ఆలయ ప్రాంగణం దద్దరిల్లింది. ఒడ్డెర కాలనీ గ్రామ పంచాయతీ నుంచి అధిక సంఖ్యలో భక్తులు బద్ది పోచమ్మకు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ నిర్వాహకులు రథోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై అజయ్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్ గౌడ్, చైర్మన్ దానవేని రాము, మాదజల, బోదాసు రాజరెడ్డి, నర్సారెడ్డి, ఏనుగు నాగిరెడ్డి, ముక్కెర ముత్యం, బొంగోని భూమాగౌడ్, చెరుకు రాజేశ్వర్ శర్మ, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, తాజా మాజీ సర్పంచులు బత్తిని రాజేశం, మన్నెగుండ్ల వెంకమ్మనర్సయ్య, జక్కుల చంద్రశేఖర్, మండ రమేష్, బెక్కం తిరుపతి, నాయకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

● **ఘనంగా రాజరాజేశ్వరుని రథోత్సవం**

రాయికల్: రాయికల్ మండలంలోని కొత్తపేట నాగాలయంలో రాజరాజేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. గత మూడు రోజులుగా జరుగుతున్న మహా శివరాత్రి వేడుకలు ఘనంగా ముగిశాయి. రథం ముందు ఉత్సవ విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



సారంగాపూర్‌లో శోభాయాత్ర నిర్వహిస్తున్న నిర్వాహకులు



రాయికల్‌లో రథోత్సవంలో పాల్గొన్న భక్తులు



మల్లాపూర్ సోమేశ్వర కొండ కింద రథాన్ని లాగుతున్న స్వాములు

● **ఘనంగా గుట్ట రాజా రాజేశ్వరా స్వామి రథోత్సవం**

బీర్‌పూర్: బీర్‌పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలో గల శ్రీ గుట్ట రాజా రాజేశ్వరా స్వామి రథోత్సవాన్ని ఆదివారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయా నిర్వహకులు ప్రత్యేకంగ ఏర్పాటు చేసినా పల్లకి ని రం గు రంగుల పూలతో అలంకరించి ఉత్సవ ముహూర్తులైన శివ పార్వతులను ఆశీనుల గావిం చి భక్తుల దర్శనార్ధం రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆ యా గ్రామాల నుండి తరలి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తాజా సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేంధర్ యా దవ్, ఎంపీటీసీ ఆడెపు మల్లీశ్వరి తిరుపతి, చుక్క రాజేంధర్, మ్యాడ సుధాకర్, మ్యాడ మల్లేశం, ఆలయ కమిటి స భ్యులు, ఆయా గ్రామాల నాయకులుప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● **ఘనంగా రథోత్సవం వేడుకలు**

మల్లాపూర్: మల్లాపూర్ మండలంలో శివరాత్రి వేడుకల్లో సందర్భంగా ఆలయాల్లో రథోత్సవాన్ని నిర్వహకులు, భక్తులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం జరిగిన వేడుకలతో జాతర ముగిసింది. ఈ సందర్భంగా మల్లాపూర్ గ్రామ శివారులోని సోమేశ్వర స్వామి కొండ కింద శనివారం అర్ధరాత్రి రథోత్సవం వైభవంగా నిర్వహకులు జరిపించారు. వేంపల్లిలోని అతి పురాతన రాజరామేశ్వర ఆలయంలో రథోత్సవాన్ని పురోహితులు భక్తులచే ఘనంగా జరిపించారు. దీంతో మండలంలో శివరాత్రి వేడుకులు ముగిశాయి. ఈ కార్యక్రమంలో నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్, మార్చి, 10 : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేచ్చేది ఒక కాంగ్రెస్ ప్రభుత్వమేనని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని వేంపేట గ్రామంలోని విద్యుత్ వినియోగ దారులకు గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ జీరో బిల్లుల అధికారులతో కలిసి ఆయన అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అధికారం లోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరు గ్యారంటీలలోని నాలుగు హామీలు అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లూరి సురేందర్‌రెడ్డి, గోరుమంతుల ప్రవీణ్, వెల్మల రాజారెడ్డి, ఏలేటి శంకర్‌రెడ్డి, ముస్కు శంకర్‌రెడ్డి, మారు గంగారెడ్డి, తుమ్మల లింగారెడ్డి, స్వామిరెడ్డి పాల్గొన్నారు.



వేంపేటలో జీరో విద్యుత్ బిల్లును అందజేస్తున్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

పేదలకు వరం గృహలక్ష్మి పథకం

కోరుట్ల రూరల్ : నిరేపేదలకు వరంలాంటి గృహలక్ష్మి పథకమని యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జోగినిపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుగా ఎంపికయిన వారికి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కరెంట్ జీరో బిల్లును అందించారు. మహిపాల్ రెడ్డి మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల అండగా వుండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 6 పథకాలను ప్రజలకు అందించే విధంగా చర్యలు చెపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు జేఎల్ఎం నరేష్, రాజేందర్, కాంగ్రెస్ నాయకులు బిట్టు, సహదేవ్, తేలు రాజ్ కుమార్, హరీష్, ముత్యపు రాజశేఖర్, బోయిని రమేష్, ఇంద్రాల ఆశోక్, తేలు శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

రైస్ మిల్ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా అన్వర్

కోరుట్ల, మార్చి 10 : జిల్లా రైస్ మిల్ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కోరుట్ల పట్టణానికి చెందిన 21వ వార్డు కౌన్సిలర్ ఎండి అన్వర్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. పట్టణంలోని మాదాపూర్ కాలనీలోని యూనియన్ భవనంలో అసోసియేషన్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసుకోని నూతన అధ్యక్షుడుగా అన్వర్‌ను ఎన్నుకున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడారు. డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, ప్రదాన కార్యదర్శిగా ఖలీల్, కోశాధికారిగా రఫీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గంను సభ్యులు సన్మానించారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడి ఎన్నిక

మెట్‌పల్లి, మార్చి, 10 : జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నూతనంగా పట్టణానికి చెందిన మహర్షిని ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు నాయకులు తెలిపారు. ఆదివారం నూతన అధ్యక్షుడు మహర్షి, ముఖ్య సలహాదారుడిగా ఆల్ రౌండర్ గంగాధర్, కార్యవర్గ సభ్యులుగా శ్రీలత, భవాని, బాణేష్‌లను ఏకగీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని నాయకులు, సభ్యులు అభినందిస్తూ శాలువలతో సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సంఘ సభ్యుల సూచనలతో క్రీడాకారులకు ఎల్లవేళాల అందుబాటులో ఉండి క్రీడీ స్ఫూర్తితో ముందుండేలా కృషి చేస్తానని అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్యరెడ్డి, కోశాధి కారి కొమురయ్య, ఉపాధ్యక్షుడు ఎడ్లపురం అంజయ్య, గజల్లి రామదాస్, కార్యవర్గ సభ్యులు శ్రీలత, భవాని, కార్తీక్, బానిష్, ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రజాహిత యాత్రలో యువకులపై దాడి

కొడిమ్యాల, మార్చి 10 : కరీంనగ్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఆదివారం రాత్రి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాహిత యాత్రలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీ యువకులు చిటాలపల్లి కల్యాణ్, నరుకుల్ల సాయిపై గుర్తు తెలియని బీజేపీ కార్యకర్తలు దాడి చేసినట్లు బాధితులు కొడిమ్యాల ఎస్సై సందీప్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీంతో పలువురు కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ వచ్చి బాధితులకు న్యాయం చేయాలని పో లీసులను కోరారు. సంఘటనపై జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ ఆదేశాలతో మల్యాల సీఐ రవి విచారణ చేపట్టారు.

జీరో బిల్లింగ్ చూసి జీర్ణించుకోలేక ఆరోపణలు

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల, మార్చి 10 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు 200 యూనిట్ల లోపు ఉన్న వినియోగదారులకు జీరో బిల్లింగ్ రాయితీని కల్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మండిపడ్డారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడిన అంతరాయం, బీఆర్ఎస్ నాయకులు చేసిన ఆరోపణలపై జీవన్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల అర్బన్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో విద్యుత్ సరఫరా మరమ్మతు దృష్ట్యా లేకపోయినప్పటికి అధికారులు కార్యక్రమం దృష్ట్యా కొంత సమయం తర్వాత సరఫరా చేశారన్నారు. దీనిని కూడా తప్పుబట్టడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని దీనికి నిదర్శనమే గణాంకాలు చేబుతాయని అవసరమైతే పరిశీలించుకోవాలని హితవు పలికారు.

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని, రానున్న ఎంపీ ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని చిలుకవాడకు చెందిన బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు కలీమ్‌తో పాటు 50 మంది యువకులు, జగిత్యాల ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యుడు శీలం సంతోష్‌తో పాటు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరగా జీవన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. అనంతరం వాణినగర్‌లో ఉన్న ఆర్యవైశ్య సంఘం ఆత్మీయ సమ్మేళాన్ని నిర్వహించగా జీవన్ రెడ్డి సమక్షంలో ప్రముఖ వ్యాపారవేత్త జిల్లా గంగా ధర్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు గిరి నాగభూషణం, వర్తక సంఘం అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొత్త మోహన్, నాయకురాళ్లు విజయలక్ష్మి, సుమ, అనిత ఉన్నారు.

విద్యుత్ శాఖపై నిందలు వేయడం సమంజసం కాదు

● మెయింటెనెన్స్‌పై ప్రకటన ముందే ఇచ్చాం ● విద్యుత్ శాఖ ఎస్ఇ సత్యనారాయణ

జగిత్యాల అర్బన్, మార్చి 10: వినియోగ దారులకు మెరుగైన విద్యుత్ సౌకర్యం అందిస్తున్న విద్యుత్ శాఖపై నిందలు వేయడం సమంజసం కాదని విద్యుత్ శాఖ ఎస్ఇ సత్యనారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని స్థానిక విద్యుత్ ప్రగతి భవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల రెండవ శనివారం విద్యుత్ నిర్వహణ ఉంటుందని, మెయింటెనెన్స్ చేస్తుంటామని ఇది తరుచూ జరిగే ప్రక్రియ అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం విషయం అన్ని ప్రధాన పత్రికలకు ప్రకటన ముందుగానే జారీ చేశామని, ఈ ప్రకటనలో ప్రాంతాల వారీగా కరెంట్ సరఫరా నిలిపివేతపై స్పష్టత ఇచ్చామన్నారు. శనివారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో పంపిణీ చేసిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పాల్గొనే సమాచారం చేరవేయ నందున తమ విధి నిర్వహణలో భాగంగా విద్యుత్ నిర్వహణ పనులు మొదలు పెట్టామన్నారు. సమాచారం ముందు తెలిపితే మెయింటెనెన్స్ చేయకుండా మరొక రోజుకు షెడ్యూల్ మార్చుకునే వారమన్నారు. ఎమ్మెల్సీ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలియగానే కేవలం ఇరవై నిమిషాల్లోపే కరెంటు సరఫరా పునరుద్ధరించామన్నారు.

పదమూడేళ్ల రికార్డు దాటిన పసుపు ధర

మెట్‌పల్లి, మార్చి, 10 : నిజామాబాద్ మార్కెట్ యార్డుల్లో వారం రోజుల నుంచి పసుపు ధర క్వింటాల్‌కు రికార్డు స్థాయిలో పెరిగి పదమూడు ఏళ్ల ధరను దాటడం ఎంతో సంతోషం కలుగుతుందని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధోనికెల నవీన్ అన్నారు. ఆదివారం పట్టణంలో విలేకరులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీ అర్వింద్ చొరవ వల్లే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రాష్ట్రానికి పసుపు బోర్డు ప్రకటన మంజూరు చేయించడం, వెంటనే క్యాబినెట్‌లో ఆమోదం తెలపడం, పసుపు బోర్డుకు సంబంధించి గెజిట్ కూడ విడుదల చేయడంతోనే రోజు రోజుకు పసుపు ధర పెరుగుతుందన్నారు. నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా పసుపు ధరలు పెరుగుతున్నాయని అధికారులు తెలపడం, నిజామాబాద్ సాంగ్లీ మార్కెట్‌ల్లో రూ. 18,900పలకడం విశేషంగా ఉందన్నారు. పెట్టిన పెట్టుబడి రాక గల్ఫ్ దేశాలకు వెళ్లిన రైతులు తిరిగి సాగు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకోవడంతోనే ధర పలుకుతుందని, రైతులు గల్ఫ్ బాట పట్టడం వలనే సాగు తగ్గిందని, కానీ విస్తీర్ణం పెరిగిందన్నారు.

పాత్రికేయులను అడ్డుకున్న పోలీసులు

సారంగాపూర్, మార్చి, 10 : దుబ్బ రాజన్న ఆలయంలో రథోత్సవ కార్యక్రమ కవరేజీకి వెళ్లిన పాత్రికేయులకు చేదు అనుభవం కలిగింది. పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. శ్రీ దుబ్బ రాజన్న జాతర రథోత్సవం ఆదివారం జరిగింది. ముందుగా రథం ముందు నిర్వహించే పూజ కార్యక్రమాలను కవర్ చేసేందకు పాత్రికేయులు లోపలికి వెళ్లే క్రమంలో అక్కడ ఉన్న పోలీసులు అడ్డుకున్నారు. దీంతో తాము స్థానిక పాత్రికేయులమని ఆలయ అధికారు లు జారీ జారీ చేసిన మీడియా పాసులను చూ పించినా లోపలికి అనుమతించ లేదు. ఎందుకు అనుమతించడం లేదని ప్రశ్నించగా స్థానిక ఎస్సై మీడియా ఎవరిని అనుమతించ వద్దని చెప్పారని వివరణ ఇచ్చారు. స్థానిక ఎస్సై తీరుపై ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. పాత్రికేయులకు జరిగిన అవమానం గురించి జీవన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకోవాలని కోరినట్లు సమాచారం.

తోటి మిత్రుడికి ఆర్థికసాయం

ధర్మపురి, మార్చి 10: ధర్మపురి మండలంలోని బూరుగుపల్లె వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నర్మూల రాజశేఖర్ కుటుంబ సభ్యులకు అగ్రి కల్చర్ డిప్లమా మిత్రులు ఆదివారం రూ 55,000 ఆర్థికసాయం అందించారు. తమతో కలిసి చదువుకున్న రాజశేఖర్ ఇటీవల బూరుగుపల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో 205-2007 అగ్రికల్చర్ డిప్లమా మిత్రులు కలిసి ముందుకు వచ్చి రాజశేఖర్ కుటుంబానికి అండగా నిలిచారు. వారందరు తమ వంతుగా డ బ్బులు సేకరించి రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. నర్మూల నరేష్, మద్ది నరేష్, వేముల కార్తీక్, మద్ది మహేష్‌బాబు, అశోక్, రవిచంద్రారెడ్డి, సుధీర్ పాల్గొన్నారు.

వీడ్కోలు హంగామా



గురువులతో విద్యార్థులు

రాయికల్, ఫిబ్రవరి 10: పట్టణంలోని వివేకవర్ధిని హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు హంగామా వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. అనంతరం తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. పాఠశాల కరస్పాండెంట్ ఖైరం సత్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

భీమారం, మార్చి 10: మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన తోకల లక్ష్మి ఇటీవల మృతి చెందగా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి 50 కిలోల బియ్యం పంపించారు. ఈ సందర్భంగా భీమారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు పోతాని విజయలు మృతు రాలి కుటుంబానికి ఆదివారం అందజేశారు. గ్రామస్థులు కొక్కుల శకుంతల పోతు రమ్య, పోతని లక్ష్మి ఉన్నారు.

రైతుల వెంట నిలిచేది కాంగ్రెస్ పార్టీయే

పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరంచంద్

మెట్‌పల్లి, మార్చి, 10 : రాష్ట్రంలో రైతులను పట్టించుకున్న పార్టీలు లేవని, కానీ రైతుల వెంట నిలిచేది కాంగ్రెస్ పార్టీయేనని పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరంచంద్, మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జోతక్కలు అన్నారు. ఆది వారం కొమిరెడ్డి రాములు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెరుకు రైతులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యంపేట నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునర్దురణ కోసం ప్రాణాలు ఉన్నంత వరకు పోరాటం చేసిన మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు చిత్రపటానికి నివాళులర్పించి, ఫ్యాక్టరీ పునరుద్ధరణ పోరాటంలో పాల్గొన్న రైతులను సన్మానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినంతరం ఫ్యాక్టరీలను తెరిపిస్తామని ఇచ్చిన హామీల ప్రకారం పునరుద్ధరణ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. చెరుకు రైతుల కల ఫలించనున్నందున ఆనందం వ్యక్తం చేస్తూ మాజీ ఎమ్మెల్యేతో పోరాటంలో పాల్గొన్న రైతులను సన్మానించామన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి నారాయణరెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి, కంది బుచ్చిరెడ్డి, ఖడ్గం గంగారెడ్డి, గురజాల రాజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.



చెరుకు రైతులను సన్మానిస్తున్న కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకుడు కొమిరెడ్డి కరంచంద్